క్లుప్తంగా

కోటగిరి ఎస్సైగా సునీల్‌కుమార్



రుద్రూర్: కోటగిరి పోలీస్‌స్టేషన్ ఎస్సైగా సునీల్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి నుంచి బదిలీపై కోటగిరి వచ్చారు. ఇక్కడ విధులు ఎస్సైగా నిర్వహిస్తున్న సందీప్ బదిలీపై నిజామాబాద్ వెళ్లారు. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సునీల్ కుమార్‌ను, బదిలీపై వెళుతున్న సందీప్‌ను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

సద్వినియోగం చేసుకోవాలి



బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌లోని గ్రంథాలయంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించి.. వసతులను కల్పిస్తున్నామని గ్రంథాలయాన్ని విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని గ్రంథాలయాన్ని సందర్శించి పరిశీలించారు. రేకుల షెడ్డు, గ్రంథాలయ ఆవరణలో మొరం వేయించినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పూర్తి స్థాయిలో వసతులు కల్పించనున్నట్లు వెల్లడించారు. యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తలారి నవీన్‌కుమార్ ఉన్నారు.

జార్జిరెడ్డికి ఘన నివాళి



నందిపేట్ (ఆర్మూర్): మండల కేంద్రంలో అఖిల భారత్ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం జార్జిరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జార్జి రెడ్డి విద్యార్థి దశ నుంచి మహామేధావి అని నేతలు కొనియాడారు. నాయకులు కే.గంగాధర్, దేవన్న, సంతోష్, ఆటో భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాలు అందజేయాలి



పెర్కిట్(ఆర్మూర్) : ఆర్మూర్ మండలంతో పాటు నందిపేట్ మండలంలోని వివిధ ఆలయాలకు పంచలోహ, రాతి విగ్రహాలను అందజేయాలని ఆలయాల కమిటీ సభ్యులు టీటీడీ పాలక మండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డిని కోరారు. ఆర్మూర్ మండలం దేగాం, మగ్గిడి, నందిపేట మండలం నిఖాల్‌పూర్ గ్రామాలలోని వేంకటేశ్వర, గంగమ్మతల్లి ఆలయాల కమిటీ సభ్యులు తిరుపతిలో టీటీడీ పాలక మండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ రెడ్డి టీటీడీ ఈవోతో మాట్లాడి వీలైనంత త్వరగా విగ్రహాలను అందజేయాలని సూచించారు. నిఖాల్పూర్ వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు మలావత్ మంచురాం, బొగ్గుల శివయ్య, కొడిచెర్ల శ్రీనివాస్, మగ్గిడి గంగమ్మతల్లి ఆలయ కమిటీ సభ్యుడు పల్లికొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా హెల్త్ క్యాంపు

నవీపేట: మండల కేంద్రంలోని గ్రంథాలయం సమీపంలో ఈ నెల 16న ప్రతిభా ఆస్పత్రి(నిజామాబాద్) ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు సోమవారం తెలిపారు. అన్ని రకాల జబ్బులకు సంబంధించిన ప్రత్యేక వైద్యులు ఈ క్యాంపులో సేవలందిస్తారని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో దూల గుట్ట సమీపంలో నిర్మిస్తున్న శుక్రవారం అమ్మవారి ఆలయ నిర్మాణానికి సోమవారం బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకుడు సంతోష్ భూమి పూజ నిర్వహించారు. ఎంపీ అర్వింద్ తన కోటా నుంచి రూ.4 లక్షల మంజూరు చేసినట్లు తెలిపారు.

ఆర్థిక సహాయం..

ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన రాజన్న అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆయనకు వైద్యం కోసం సంతోష్ రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

చెక్కుల పంపిణీ

ఎడపల్లి(బోధన్): జానకంపేట గ్రామానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు సోమవారం సీఎం సహాయ నిధి చెక్కులను సోమవారం ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బిల్లా రామ్మోహన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. నాయకులు కిషోర్, తాహెర్, మిద్దె చిన్నయ్య, జక్కం బాలింగం ఉన్నారు.

కోళ్ల ఎరువుకు డిమాండ్!

- వసుపు సాగు చేసే నేలల్లో వేస్తున్న రైతులు
- ఈ ఎరువుతో అధిక దిగుబడులు వస్తాయంటున్న రైతులు



నాగాపూర్‌లో పంట భూముల్లో వేసిన కోళ్ల పేడ బస్తాలు

బాల్కొండ : వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు రావడంతో రైతులు సేంద్రియ వ్యవసాయాన్నే అధికంగా చేపడుతున్నారు. ఇందులో భాగంగా గొర్రెలు, మేకలు, పశువుల పేడతో పాటు కోళ్ల పేడను కూడా ఎరువుగా వినియోగిస్తున్నారు. బాల్కొండ మండల పరిధిలోని నాగాపూర్, బస్సాపూర్, జలాల్‌పూర్ గ్రామాల్లో అధికంగా కోళ్ల పేడను ఎరువుగా విక్రయిస్తున్నారు. ఒక్క బస్తా ఎరువును రూ.110కు కొనుగోలు చేస్తున్నారు. ఎకరానికి 60 నుంచి 70 బస్తాల ఎరువును వేస్తున్నారు. ఇతర సేంద్రియ ఎరువులతో పోల్చుకుంటే ధర కూడ తక్కువ కావడంతో రైతులు కోళ్ల పేడ ఎరువు వైపే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. పసుపు పంటను సాగు చేసే నేలలతో పాటు, వరి పంటను సాగు చేసే నేలల్లో కూడా ఎక్కువగా ఈ ఎరువును వినియోగిస్తున్నారు. తేమ శాతం ఎక్కువగా ఉన్న నేలల్లో, చౌడు నేలల్లో ఈ కోళ్ల పేడ ఎరువు మంచిగా భూసారాన్ని పెంచుతుందని రైతులు అంటున్నారు. వెచ్చదనం ఎక్కువగా ఉండటంతో పసుపు పంటకు దుంపకుళ్లు సోకకుండా కాపాడుతుందని రైతులు అంటున్నారు. గ్రామాల్లో ఏ చేనులో చూసినా కోళ్ల పేడ ఎరువులే కనిపిస్తున్నాయి. కొందరు రైతులు ముందస్తుగానే పంట భూముల్లో ఎరువులను వేస్తున్నారు. రసాయన మందులు ఎక్కువగా వాడటం వల్ల నేల తన సహజ స్వభావాన్ని కోల్పోతుంది. దీంతో పంటలకు అనేక తెగుళ్లు సోకటానికి కారణమవుతుంది. భూసారం పెంచటానికి సేంద్రియ ఎరువులనే ఎక్కువగా వినియోగించాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

ఏటా వినియోగిస్తాం..



కోళ్ల పేడ ఎరువును ఏటా పసుపు విత్తే భూమిలో వినియోగిస్తాం. ధర కూడ తక్కువగా ఉండటంతో ఎక్కువగా కోళ్ల ఎరువునే వాడుతున్నాం. నీరు పట్టే భూమిలో మంచిగా పని చేస్తుంది. పంట దిగుబడి ఎక్కువ వస్తుంది.

– నర్సయ్య, రైతు, నాగాపూర్

సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం



సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంటిలో భోజనం చేస్తున్న కాంగ్రెస్ నేత సునీల్‌రెడ్డి

మోర్తాడ్: రేషన్ వినియోగదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం వరంగా మారిందని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి అన్నారు. సోమవారం భీమ్‌గల్ మండలం మెండోరాలో పందిరి విజయలక్ష్మి, బాలకిషన్ దంపతుల ఆహ్వానం మేరకు సన్నబియ్యంతో వండిన భోజనం చేయడానికి ఆయన హాజరయ్యారు. బాలకిషన్ కుటుంబ సభ్యులతో కలిసి ఆయన భోజనం చేశారు. రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న బియ్యం మార్కెట్‌లో లభించే బియ్యానికి తేడా లేదని చెప్పారు.



ఉప్లూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ దేవేందర్



నందిగామలో ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగిటి రాంచందర్

వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కమ్మర్‌పల్లి: ఉప్లూర్‌లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ రేగుంట దేవేందర్ సోమవారం ప్రారంభించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, నాయకులు చిన్నారెడ్డి, సుంకరి విజయ్ కుమార్, వీడీసీ అధ్యక్షుడు రామ్‌రెడ్డి, సీఈవో శంకర్ పాల్గొన్నారు.

నవీపేట: బినోల, నందిగామ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిజామాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగిటి రాంచందర్ సోమవారం ప్రారంభించారు. ఐకేపీ ఏపీఎం భూమేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



వేల్పూర్‌లో .. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేశ్‌రెడ్డి



నందిపేట్: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

సాక్షి నెట్‌వర్క్ : ఆర్మూర్, బోధన్, బాల్కొండ, బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంత్యోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీలు, వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆయన కృషి వల్లే బలహీనవర్గాలన్నీ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. అంబేడ్కర్ అందరివాడని వ్యాఖ్యానించారు.



ఆర్మూర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి, పసుపు బోర్డు చైర్మన్ గంగారెడ్డి

అంబేడ్కర్ విగ్రహానికి వినతి



కమ్మర్‌పల్లి: గ్రామాభివృద్ధి కమిటీలకు జ్ఞానోదయం కలిగించాలని జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కమ్మర్‌పల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్‌లో గౌడ కుల వృత్తిపై వీడీసీ ఆంక్షలు విధించిందని గౌడ సంఘం నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. శ్రీనివాస్‌గౌడ్, యాదగిరి గౌడ్, దూలూర్ కిషన్‌గౌడ్, మల్యాల సుభాష్‌గౌడ్, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.



బోధన్ పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, దళిత నేతలు



జన్నేపల్లిలో.. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావ్



అక్లూర్‌లో.. కాంగ్రెస్ నేత సునీల్ రెడ్డి



నందిపేటలో బీఎస్పీ ఆధ్వర్యంలో..



భీమ్‌గల్ మండల పరిషత్ కార్యాలయంలో ..



పోతంగల్ మండల కేంద్రంలో...



ఏర్గట్ల మండల కేంద్రంలో.. కాంగ్రెస్ నాయకులు



మచ్చర్లలో..



మాక్లూర్‌లో.. కాంగ్రెస్ నాయకులు



బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో..



మామిడిపల్లిలో పీడీఎస్‌యూ నేతల మార్నింగ్ వాక్



వీరన్నగుట్టలో.. కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు



వర్నిలో .. మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్



నందిపేట: కాంగ్రెస్ ఆధ్వర్యంలో



ముప్కాల్‌లో రక్తదానం శిబిరం

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

బాల్కొండ: మండల కేంద్రంలోని ఫైర్‌స్టేషన్‌లో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలను ఇన్‌చార్జి అగ్నిమాపక శాఖాధికారి శేఖర్ ప్రారంభించారు. ఈ నెల 14 నుంచి 20 వరకు వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. 1944లో ముంబైలో విక్టోరియా డాక్ యార్డులో ప్రాణాలు కోల్పోయిన వారి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు.



బాల్కొండ: వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

ప్రమాదం జరిగితే వెంటనే సమాచారమివ్వాలి

ఆర్మూర్‌టౌన్: ఎక్కడైనా అగ్నిప్రమాదం సంభవిస్తే వెంటనే ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని అగ్నిమాపక శాఖాధికారి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆర్మూర్ తహసీల్ ఆవరణలో గల అగ్నిమాపక శాఖ కార్యాలయంలో సోమవారం నేషనల్ ఫైర్ సర్వీస్ డేలో భాగంగా ప్రతి సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

రుద్రూర్: పోతంగల్ మండలం హెగ్డోలి జీపీ పరిధిలోని బాకర్ ఫారం గ్రామంలో చేపట్టే సీసీ రోడ్డు పనులను సోమవారం స్థానిక నాయకులు ప్రారంభించారు. సీసీ రోడ్డు పనులకు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి రూ.10 లక్షలు మంజూరు చేశారని నేతలు పేర్కొన్నారు. నాయకులు శ్రీనివాసరావ్, వినోద్ బాబు, సుంకరి దత్తు, సుబ్బారావు, ఉదయ్, తులసి రామ్, సాయిలు, రమేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ: ముప్కాల్ మండలం వెంచిర్యాల్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యంరెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షల మంజూరయ్యాయన్నారు. పార్టీ నాయకులు మధు, యూసుఫ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



వెంచిర్యాల్‌లో పనులు ప్రారంభిస్తున్న నేతలు

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

ఆర్మూర్‌టౌన్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఉపసహరించుకోవాలని మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని టెక్ మజీద్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం అక్కడ బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వీరికి సీపీఐఎంఎల్ నాయకులు మద్దతు తెలిపారు.



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న మైనార్టీ నేతలు

అంబేడ్కర్ జయంతిలో స్వల్ప ఉద్రిక్తత

వేల్పూర్: మండల కేంద్రంలో సోమవారం జరిగిన అంబేడ్కర్ జయంతిలో మాల, మాదిగ వర్గీయుల మధ్య స్వల్ప ఉద్రిక్తత, వాగ్వాదం చోటు చేసుకుంది. జయంతికి ప్రతి ఏటా అంబేడ్కర్ విగ్రహాన్ని మాల వర్గీయులు పూలతో అలంకరించి ఉత్సవాన్ని ప్రారంభిస్తారు. సోమవారం ఉదయం మాదిగ వర్గీయులు అంబేడ్కర్ విగ్రహం వద్దకు వచ్చి ముందుగా పూలమాల వేసేందుకు పూనుకున్నారు. ప్రతిసారి మాల అంబేడ్కర్ సంఘం వారు పూలమాల వేసిన తర్వాతనే ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, ఇతరులు పూలమాల వేస్తారని మాదిగ వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. వేల్పూర్ ఎస్సై సంజీవ్, పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలను సముదాయించారు. తర్వాత జయంతిని నిర్వహించారు.

నేటి సన్నాహక సమావేశానికి తరలి రావాలి

వర్ని: బాన్సువాడ పట్టణ కేంద్రంలో మంగళవారం నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సన్నాహక సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని టీఆర్ఎస్వీ జిల్లా కో–ఆర్డినేటర్ ఎజాజ్ కోరారు. సోమవారం వర్ని మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ 24 వసంతాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్లో నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేసేందుకు 15న బాన్సువాడలో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సినిమాలు

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి (తెలుగు) - 10.00, 1.05, 7.15, 10.20, ఫలక్‌నుమా దాస్(తెలుగు)-4.10
- స్క్రీన్-2 జాక్(తెలుగు)-10.50, 1.45, 4.40, 7.35, 10.30
- స్క్రీన్-3 ద మమ్మీ (తెలుగు)-12.20, 2.50, 5.20, 7.50, 10.20
- స్క్రీన్-4 గుడ్‌బ్యాడ్ అగ్లీ (తెలుగు)-10.30, 1.25 7.05, 10.0, మ్యాడ్ స్క్వేర్(తెలుగు) -4.20



మాంసం ధరలు(రూ..)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	93,700	వెండి(కిలో)	98,000
22 క్యారెట్స్	85,562		

– నిజామాబాద్ బిజినెస్

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వర్ని: ఉమ్మడి వర్ని మండలంలోని లబ్ధిదారులకు సోమవారం బాన్సువాడలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. వర్నికి చెందిన నలుగురికి, చందూరుకు చెందిన ఐదుగురికి, మోస్రాకు చెందిన 11 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో గల పీవీఆర్ భవన్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్ పంపిణీ చేశారు. పెర్కిట్‌కు చెంది శివాత్మి కుటుంబ సభ్యులకు రూ. 27,500 విలువ చేసే చెక్కును అందజేశారు. కాంగ్రెస్ నాయకులు పండిత్ పవన్, రాజ్ కుమార్, లిక్కి శంకర్ పాల్గొన్నారు.



లబ్ధిదారులతో ఎమ్మెల్యే పోచారం



చెక్కు అందజేస్తున్న సాయిబాబా గౌడ్